నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
31 జూలై 2024
పేజీలు 8

**సాథీ 2.0 యాప్**

క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. 'సాథీ 2.0' యాప్‌ను జూన్ 2న అందుబాటులోకి తెచ్చింది. పర్సనల్ ఫైనాన్స్‌లోని సంక్లిష్ట ఆర్థికాంశాలను సరళతరం చేసేందుకు ఈ యాప్‌ను రూపొందించారు. ఆధునికీకరించిన సాథీ యాప్ యూజర్ ఫ్రెండ్లీగా ఉంటుందని సెబీ పేర్కొంది. క్యాలిక్యులేటర్స్, మాడ్యూల్స్ ఉంటాయని, స్టాక్ ఎక్స్ఛేంజీల్లో షేర్ల క్రయవిక్రయాలు, మ్యూచువల్ ఫండ్స్, ఈటీఎఫ్ లావాదేవీలతో పాటు కేవైసీ నిబంధనల వివరణ వంటివి తెలుసుకోవచ్చు.

# తెలంగాణ ప్రాంతీయ సమితిని స్థాపించింది ఎవరు?

## తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఏర్పాటు

**గతవారం తరువాయి..**

51. కేంద్ర శ్రీకృష్ణ కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేసింది?
1) 2010, ఫిబ్రవరి 3
2) 2010, ఫిబ్రవరి 12
3) 2010, ఫిబ్రవరి 14
4) 2010, మార్చి 12

52. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఏ రోజున ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు?
1) 2009, నవంబర్ 18
2) 2009, నవంబర్ 29
3) 2009, డిసెంబర్ 9
4) 2009, డిసెంబర్ 29

53. కింది వాటిలో సీ నారాయణరెడ్డి రచన కానిది?
1) విశ్వంభర
2) కర్పూర వసంతరాయలు
3) మట్టి మనిషి ఆకాశం
4) తరం మారింది

54. కింది వాటిని జతపర్చండి?

| | |
|---|---|
| 1. కోనేరు రామకృష్ణారావు కమిటీ | ఎ. విద్యుచ్ఛక్తి సంస్కరణలు |
| 2. సుబ్రమణ్యం కమిటీ | బి. పరిశ్రమల వ్యవహారాల పరిశీలన |
| 3. గంగోపాధ్యాయ కమిటీ | సి. విద్యాసంస్కరణలు |
| 4. హితేన్ భయ్యా కమిటీ | డి. ప్రభుత్వ ఉద్యోగాల కోత, ఖర్చుల తగ్గింపు |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
3) 1-ఎ, 2-డి, 3-బి, 4-సి
4) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ

55. కింది వాటిని కాలక్రమంలో వరుసగా అమర్చండి?
ఎ. సకల జనుల సమ్మె
బి. సడక్ బంద్
సి. మిలియన్ మార్చ్
డి. సహాయ నిరాకరణ
1) ఎ, బి, సి, డి 2) బి, సి, ఎ, డి
3) డి, సి, ఎ, బి 4) డి, బి, ఎ, సి

56. 1969 జై తెలంగాణ ఉద్యమ కాలంలో కింది వారిలో మొదట ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించింది?
1) అన్నాబత్తుల రవీంద్రనాథ్
2) పోటు కృష్ణమూర్తి
3) కొలిశెట్టి రామదాసు
4) అనురాధ

57. తెలంగాణ సమస్యపై అచ్చయిన మొదటి పరిశోధనాత్మక గ్రంథం ఏది?
1) తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ ఇన్ జస్టిస్
2) తెలంగాణ మూవ్‌మెంట్ ఇన్వెస్టిగేటివ్ ఫోకస్
3) తెలంగాణ ప్రాబ్లమ్ అండ్ సొల్యూషన్
4) తెలంగాణ ప్రాబ్లమ్ అండ్ సపరేట్ స్టేట్

58. కింది ఏ జాతరలో ఉద్దాల సేవ జరుగుతుంది?
1) కురుమూర్తి 2) ఏడుపాయల
3) కొండగట్టు 4) కొడవటంచ

59. 'భారతదేశం కడుపులో ఏర్పడిన పుండు తొలగిపోయి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది'. అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) రామానంద తీర్థ
2) జవహర్‌లాల్ నెహ్రూ
3) గోవింద వల్లభ్ పంత్
4) వల్లభాయ్ పటేల్

60. ముల్కీ ఉద్యమం ఏ పట్టణంలో ప్రారంభమైంది?
1) హైదరాబాద్ 2) వరంగల్
3) నిజామాబాద్ 4) ఖమ్మం

61. ప్రభుత్వం రాంజీ గోండును ఏ పట్టణంలో ఉరి తీసింది?
1) ఆసిఫాబాద్ 2) నిజామాబాద్
3) నిర్మల్ 4) ఉట్నూరు

62. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలంగాణ ముఖ్యమంత్రులు ఎంత కాలం పాలించారు?
1) నాలుగున్నర సంవత్సరాలు
2) ఐదు సంవత్సరాలు
3) ఆరు సంవత్సరాల మూడు నెలలు
4) ఏడు సంవత్సరాల 11 నెలలు

63. 2004 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్, వామపక్షాలతో కూడిన కూటమికి వచ్చిన ఓట్ల శాతం ఎంత?
1) 42 శాతం 2) 44 శాతం
3) 51 శాతం 4) 54 శాతం

64. తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ ఫోరం కన్వీనర్ ఎవరు?
1) జానారెడ్డి 2) గోవర్ధన్ రెడ్డి
3) ఆమోస్ 4) చిన్నారెడ్డి

65. తెలంగాణ ప్రగతి వేదిక స్థాపకులు ఎవరు?
1) రాపోలు ఆనంద భాస్కర్
2) నందిని సిధారెడ్డి
3) హరినాథ్ 4) వీ ప్రకాశ్

66. కింది వాటిని కాలానుక్రమంగా అమర్చండి?
ఎ. ఆరు సూత్రాల పథకం
బి. ఐదు సూత్రాల పథకం
సి. ఎనిమిది సూత్రాల పథకం
డి. ప్రెసిడెన్షియల్ ఆర్డర్
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, డి, సి
3) బి, సి, ఎ, డి 4) సి, బి, ఎ, డి

67. తెలంగాణ డాక్టర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఎవరి నేతృత్వంలో ఏర్పడింది?
1) డా. సురుష్ చంద్ర
2) డా. ఎల్ శ్రీనివాస్
3) డా. బూర నర్సయ్య గౌడ్
4) డా. మధుశేఖర్

68. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని సగర్వంగా చెప్పినది ఎవరు?
1) కాళోజీ నారాయణరావు
2) దాశరథి కృష్ణమాచార్యులు
3) వట్టికోట ఆళ్వారుస్వామి
4) దాశరథి రంగాచార్యులు

69. తెలంగాణ ప్రాంతీయ సమితిని స్థాపించింది ఎవరు?
1) మదన్ మోహన్ 2) మల్లికార్జున్
3) మర్రి చెన్నారెడ్డి 4) కొలిశెట్టి రామదాసు

70. హైదరాబాద్ రాష్ట్ర శాసనసభలో మొత్తం స్థానాల సంఖ్య ఎంత?
1) 175 2) 180
3) 164 4) 212

71. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వానికి సలహాదారుగా నియమితులైంది ఎవరు?
1) ప్రేమ్‌చంద్ గాంధీ 2) హీరాలాల్
3) శికుమార్ 4) ఎంకే వెల్లోడి

72. విజయదశమి సందర్భంగా ప్రజలు ఒకరికొకరు బంగారం పేరుతో ఇచ్చి పుచ్చుకునేది ఏది?
1) బంగారం 2) పూలు
3) పండ్లు 4) జమ్మి ఆకులు

73. బతుకమ్మలో ఎక్కువగా ఉపయోగించే పువ్వు ఏది?
1) కట్ల 2) గన్నేరు
3) గుమ్మడి 4) తంగేడు

74. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ బోనాల పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తిస్తూ ఎప్పుడు ఉత్తర్వులు జారీ చేసింది?
1) 2014, జూన్ 16
2) 2014, జూలై 21
3) 2014, జూలై 16
4) 2014, జూన్ 18

75. అరవముదు అయ్యంగార్ కమిటీని ఎందుకు నియమించారు?
1) సంఘ సంస్కరణల కోసం
2) రాజకీయ సంస్కరణల కోసం
3) భూమిశిస్తు వ్యవహారాల పరిశీలనకు
4) పరిశ్రమల స్థాపన కోసం

76. జేఎన్ చౌదరి హైదరాబాద్ రాష్ట్ర మిలిటరీ గవర్నర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు స్వీకరించారు?
1) 1948, సెప్టెంబర్ 17
2) 1948, సెప్టెంబర్ 18
3) 1948, సెప్టెంబర్ 20
4) 1948, సెప్టెంబర్ 24

77. కింది అంశాలను జతపర్చండి?

| | |
|---|---|
| 1. ఇత్తడి కళా కేంద్రం | ఎ. నిర్మల్ |
| 2. పూసల పరిశ్రమ | బి. పెంబర్తి |
| 3. లేసు అల్లికల పరిశ్రమ | సి. పాపానాయుడు పేట |
| 4. పెయింటింగ్ బొమ్మలు | డి. దుమ్ముగూడెం |

1) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
4) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

78. తెలంగాణలో జరిగే అతిపెద్ద జాతర ఏది?
1) కొండగట్టు 2) నాగోబా
3) సమ్మక్క-సారక్క 4) వెంకోబా

79. విప్లవ రచయితల సంఘం ఎప్పుడు ఏర్పడింది?
1) 1968 2) 1970
3) 1972 4) 1974

80. తెలంగాణ ప్రజాసమితిని తిరిగి ఎప్పుడు పునరుద్ధరించారు?
1) 1982 2) 1984
3) 1987 4) 1989

81. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో జరిగిన అక్రమాలను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో?
1) జీవో 574 2) జీవో 529
3) జీవో 595 4) జీవో 610

82. గిర్ గ్లానీ కమిషన్‌ను ఎప్పుడు నియమించారు?
1) 1986 2) 1996
3) 2001 4) 2003

83. జై ఆంధ్ర ఉద్యమకాలంలో ఆంధ్ర నాయకులు ఉద్యమ నిర్వహణకు 'ప్రజాపరిషత్తు' అనే సంస్థను ఏ పట్టణంలో ఏర్పాటు చేశారు?
1) విజయవాడ 2) కాకినాడ
3) తిరుపతి 4) నెల్లూరు

84. కేంద్ర ప్రభుత్వం 371-డి, 371-ఇ ఆర్టికల్స్‌ను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆమోదించింది?
1) 30వ సవరణ 2) 31వ సవరణ
3) 32వ సవరణ 4) 33వ సవరణ

85. జల్, జంగిల్, జమీన్ అనే పోరాట నినాదం ఎవరిది?
1) రాంజీగోండు 2) కుమ్రం భీం
3) సవరం ఎల్లయ్య
4) బల్మూరి కొండల రాయుడు



86. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ఆవిర్భవించింది?
1) 1980 2) 1982
3) 2000 4) 2001

87. దగాపడ్డ తెలంగాణ పేరుతో సభ ఎక్కడ జరిగింది?
1) సూర్యాపేట 2) హన్మకొండ
3) సిద్దిపేట 4) భువనగిరి

88. సూర్యాపేట డిక్లరేషన్‌ను ఎవరు ప్రతిపాదించారు?
1) వీ ప్రకాశ్
2) డా. చెరుకు సుధాకర్
3) భరత్ కుమార్
4) బెల్లయ్య నాయక్

89. కింది అంశాలను జతపర్చండి?

| | |
|---|---|
| 1. తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ | ఎ. 1997 |
| 2. తెలంగాణ స్టూడెంట్స్ ఫోరం | బి. 1998 |
| 3. తెలంగాణ ఐక్యవేదిక | సి. 1991 |
| 4. తెలంగాణ జనసభ | డి. 1986 |

1) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
4) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

90. తెలంగాణ జనసభ మొదటి కన్వీనర్ ఎవరు?
1) సాయిబాబా
2) ఆకుల భూమయ్య
3) ప్రొ. జయశంకర్
4) జనార్దన్ రావు

91. తెలంగాణ గాంధీగా ప్రసిద్ధి చెందింది ఎవరు?
1) జమలాపురం కేశవరావు
2) రామానంద తీర్థ
3) కేవీ రంగారెడ్డి
4) భూపతి కృష్ణమూర్తి

92. 'హైందవ ధర్మవీరులు' గ్రంథ రచయిత ఎవరు?
1) సురవరం ప్రతాపరెడ్డి
3) మాడపాటి హనుమంతరావు
3) కొండా లక్ష్మణ్ బాపూజీ
4) వట్టికోట ఆళ్వారు స్వామి

93. డా. సి. నారాయణ రెడ్డి రచించిన ఏ కావ్యానికి 1988లో జ్ఞానపీఠ్ అవార్డు వచ్చింది?
1) విశ్వంభర
2) కర్పూర వసంతరాయలు
3) మంటలు-మానవుడు
4) మధ్యతరగతి మందహాసం

94. భర్త మరణిస్తే అతని సోదరులను వివాహం చేసుకునే సంప్రదాయం తెలంగాణలోని ఏ గిరిజన తెగలో ఉంది?
1) గోండులు 2) కోయలు
3) కొండ రెడ్లు 4) పర్ధాన్‌లు

95. హైదరాబాద్ సంస్థాన ప్రజల అక్షరాస్యతా శాతం ఎంత?
1) 4.8 2) 5.2 3) 5.4 4) 6

96. సర్ఫేఖాస్ అంటే ఏమిటి?
1) జాగీర్దారీ భూమి
2) నిజాం బంధువుల భూమి
3) సంస్థానాధీశుల భూమి
4) నిజాం సొంత భూమి

97. హైదరాబాద్ సంస్థానం ఏ ఆకారంలో ఉండేది?
1) చతురస్రాకారం 2) త్రికోణాకృతి
3) దీర్ఘ చతురస్రాకారం
4) పంచకోణాకృతి

98. సమ్మక్క-సారక్క జాతరలో ప్రదర్శించే నృత్యం ఏది?
1) కుర్రు నృత్యం 2) గరగల నృత్యం
3) కోయ నృత్యం 4) గుస్సాడి నృత్యం

99. నిజాం నవాబు ఉస్మాన్ అలీఖాన్ వెట్టిచాకిరీని రద్దు చేస్తూ ఎప్పుడు ఫర్మానా జారీ చేశాడు?
1) 1920, డిసెంబర్ 12
2) 1922, మార్చి 20
3) 1923, మార్చి 20
4) 1922, ఏప్రిల్ 18

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 51-1, | 52-2, | 53-4, | 54-4, |
| 55-3, | 56-1, | 57-2, | 58-1, |
| 59-4, | 60-2, | 61-3, | 62-3, |
| 63-3, | 64-4, | 65-1, | 66-4, |
| 67-3, | 68-2, | 69-4, | 70-1, |
| 71-4, | 72-4, | 73-4, | 74-1, |
| 75-2, | 76-2, | 77-1, | 78-3, |
| 79-2, | 80-3, | 81-4, | 82-3, |
| 83-1, | 84-3, | 85-2, | 86-2, |
| 87-4, | 88-2, | 89-1, | 90-2, |
| 91-4, | 92-1, | 93-1, | 94-3, |
| 95-1, | 96-4, | 97-4, | 98-3, |
| 99-3, | | | |

టి.సురేష్‌కుమార్
టీఎస్ ఉద్యమ ఫ్యాకల్టీ
హైదరాబాద్

